ప్రేమకు ప్రతీక ఈద్ ఉల్ ఫితర్

● వైభవంగా రంజాన్ పండుగ

సాక్షి నెట్‌వర్క్: ఎదుటి వ్యక్తిని ప్రేమించాలని, అలాంటి ప్రేమకు ప్రతీకగా ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ సారాంశమని ముస్లిం మత పెద్దలు బోధించారు. ఉన్నవారు లేనివారికి దానం చేయడం ద్వారా అల్లాహ్ ప్రేమను పొందవచ్చని తెలిపారు. శనివారం ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గాలు కిటకిటలాడాయి. ఈసందర్భంగా హిందూ, ముస్లింలు ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకున్నారు. ఇంటిల్లిపాది తీపి, నోరూరించే పసందైన పిండి వంటలు తయారు చేసుకొని ఆనందంగా పంచుకున్నారు.



అద్దంకి: దుబాయ్ షేక్ వేషధారణలో బాలుడు



చీరాలలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వెంకటేష్



మార్టూరులో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పంగులూరులో రంజాన్ ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఇరు కుటుంబాల ఘర్షణలపై కేసు

యద్దనపూడి: కుక్క వెంట పడటంతో రాయి విసిరినందుకు ఇరుకుటుంబాల మధ్య ఘర్షణ జరిగి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈఘటన శుక్రవారం రాత్రి మండలంలోని అనంతవరం గ్రామంలో జరిగింది. ఏఎస్సై శేషసాయి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మద్దిరాల సాల్మన్, మద్దిరాల ప్రేమానందమ్మ ఇరుగుపొరుగు కుటుంబాలు. ఇంటి స్థలం విషయంలో వీరికి వివాదాలున్నాయి. శుక్రవారం రాత్రి మద్దిరాల సాల్మన్ ప్రేమానందమ్మ ఇంటి మీదుగా వెళ్తుండగా రోడ్డుపై ఉన్న కుక్క వెంట పడటంతో సాల్మన్ రాయి విసిరాడు. దీంతో ప్రేమానందమ్మ మా కుక్కనే కొడతావా అంటూ రాయి విసిరింది. దాంతో ఇరుకుటుంబాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో సాల్మన్ రాజు అక్క దేవుని దయమ్మకు కొద్దిపాటి దెబ్బలు తగలాయి. ఈ మేరకు వీరిరువురు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

అంతర్గత రోడ్లకు ప్రత్యేక ప్రాధాన్యత

● ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి

వేటపాలెం: నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని అక్కాయిపాలెం పంచాయతీ లక్ష్మీపురంలో రూ.52.20 లక్షల నిధులతో నూతనంగా వేసిన సీసీ రోడ్డు, చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, డీఈ శేషయ్య, ఎంపీడీఓ శర్మ, ఈఓఆర్‌డీ శ్రీనివాసులు, ఏపీవో సుధారాణి, ఏవో కాశీవిశ్వనాద్, మాజీ సర్పంచ్ జంగిలి రామారావు, పులి వెంకటేశ్వర్లు, దోనెంపూడి తిమోతి, సురేష్, బుర్ల శివ, ఆవుల కొండలు, బుర్ల మరళి, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, బొమ్మిడి నాగరాజు, బుజ్జిమ్మ పాల్గొన్నారు.



శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం, వెంకటేష్

వెంకటేశ్వరస్వామి ఆలయానికి నిధులు మంజూరు

మేదరమెట్ల: తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా కొరిశపాడు మండలంలోని కుర్రవానిపాలెం గ్రామం హరిజనవాడలో వెంకటేశ్వరస్వామి నిర్మాణానికి రూ. 10 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా శనివారం దేవదాయశాఖ టీటీడీ ఇంజినీర్ అధికారులు ఈఈ టీ వైకుంఠరావు, ఎఈ ఎస్‌రాజు, ఇన్స్‌పెక్టర్ పీ. శైలేంద్రకుమార్‌లు గ్రామంలో ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. వెంటనే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టాలన్నారు. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరుకు సహకరించిన టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే బీసీహెచ్ గరటలయ్యలకు సర్పంచ్ దశరథరామయ్య కృతజ్ఞతలు తెలిపారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న దేవదాయ శాఖ అధికారులు

పలు స్టేషన్లకు ఎస్సైల కేటాయింపు



సురేష్, ఎస్సై, చినగంజాం



ఎస్సై శ్రీనివాసరావు

కారంచేడు: కారంచేడు సబ్ ఇన్‌స్పెక్టర్‌గా జీ శ్రీనివాసరావును నియమిస్తూ శనివారం ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల జారీ చేశారు. ఎస్పీ కార్యాలయ ఆదేశాల మేరకు.. బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ (డీఎస్‌బీ)లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జీ శ్రీనివాసరావును కారంచేడు ఎస్సైగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై ఎం అనితను ఎస్పీ వీఆర్‌కు పిలిచారు. ఆమె ఇక్కడ తక్కువ కాలం పనిచేశారు. నూతన ఎస్సైగా ఆదివారం బాధ్యతలు తీసుకుంటానని శ్రీనివాసరావు సాక్షికి తెలిపారు.

చినగంజాం ఎస్సైగా సురేష్

చినగంజాం: చినగంజాం ఎస్సైగా కొమ్మనశెట్టి సురేష్ నియమితులయ్యారు. గతంలో ఎస్సైగా పనిచేసిన కట్టా అనూక్ బదిలీపై యద్దనపూడి మండలం వెళ్లడంతో ఆయన స్థానంలో సురేష్ నియమితులయ్యారు.

యువకుడికి గాయాలు

బల్లికురవ: బైకు అదుపుతప్పడంతో రోడ్డు మార్జిన్‌లో పడి ఓ యువకుడు స్పృహ కోల్పోయాడు. ఈ ఘటన శనివారం బల్లికురవ-కొమ్మాలపాడు ఆర్‌అండ్‌బీ రోడ్డులోని బల్లికురవ, చెన్నుపల్లి గ్రామాల మధ్య జరిగింది. స్థానికులు 108కి సమాచారం ఇవ్వటంతో సంతమాగులూరు నుంచి వచ్చిన వాహనం ఈఎంటీ చెన్నయ్య, పైలట్ రామాంజనేయులు క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స చేసి ఉన్నత చికిత్సకై మార్టూరు వైద్యశాలకు తరలించారు.